Visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

మంగళవారం, 27 ఆగష్టు 2024
పేజీలు: 05




బయటపడ్డ రాగూర్ కళాశాల బాగోతం..!!



# రాగూర్ కళాశాలపై చర్యలేవి..?

## కళాశాలలో అనుమతులు లేకుండా హాస్టల్ నిర్వహణ.

## సెలవు రోజు కూడా విద్యార్థులను కళాశాలకు ఆటోలో తరలిస్తున్న వైనం.

- జిల్లా ఇంటర్మీడియట్ అధికారి దృష్టికి తీసుకెళ్లిన సూర్య ప్రతినిధి.
- 10 రోజులు సమయం ఇవ్వమని కోరిన అధికారి..
- రెండు వారాల తర్వాత వివరణ కోరగా అక్కడ హాస్టల్ నిర్వహించడం లేదని వెల్లడించిన అధికారి.
- సూర్య ప్రతినిధి మళ్ళీ సందర్శిస్తే అక్కడ హాస్టల్ యధాతధం....
- ఆ దృశ్యాలు అధికారికి చూపిస్తే జవాబు లేదు.
- ఇదంతా ఇంటర్మీడియట్ అధికారి ఆడుతున్న నాటకమా..?
- బహిరంగగా కన్పిస్తున్న పట్టించుకోకుండా కాసులకు కక్కుర్తి పడుతున్న వైనం...
- ఆదివారం కూడా సెలవు ఇవ్వకుండా విద్యార్థులను కళాశాలకు ఆటోలో తరలిస్తున్న వైనం.
- లబోదిబోమంటున్న విద్యార్థులు.
- విచారణ చేసిన కొద్దీ బహిర్గతం అవుతున్న కొత్త కొత్త విషయాలు..
- నిజాన్ని నిర్భయంగా చెప్తుంటే కేసులు పెడతామని బెదిరింపులు...

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగష్టు 26, సూర్య మేజర్ న్యూస్**

ఒక విద్యార్థి బాగా చదివి ఉన్నత స్థాయిలో ఎదగాలంటే విద్యాసంస్థతో పాటు ఉపాధ్యాయ సిబ్బంది కూడా దానికి అర్హులై ఉండాలి. కానీ బాన్సువాడ విద్యాసంస్థలు మాత్రం అందుకు విరుద్ధంగా ఉన్నాయి. ఎ ఒక్క కళాశాలలో, పాఠశాలలో సరైన వసతులు లేవు. కనీసం టాయిలెట్స్ లేక విద్యార్థులు బయటకు వెళ్లే పరిస్థితి. కొన్ని కళాశాలలో సరైన సిబ్బంది లేదు. కానీ అర్హులైన వారి సర్టిఫికెట్స్ చూపిస్తూ తరగతులు మాత్రం అర్హత లేని వారితో నిర్వహిస్తున్నారు. కొన్ని కళాశాలలో పరిమితికి మించి అడ్మిషన్స్ తీసుకుంటున్నారు. ఇదంతా కూడా జిల్లా విద్యాధికారులకు తెలియంది కాదు. ఇవన్నీ కూడా కళ్ళకు కట్టినట్టు కన్పిస్తున్న మామూళ్ళ మత్తులో పడి లక్షలకు లక్షలు దండుకుంటూ ఇష్టానుసారంగా అనుమతులు ఇచ్చేస్తున్నారు.

**స్పందించని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి.**

ఇటీవల సూర్య నేటి దిన పత్రిక లో బయటపడ్డ రాగూర్ కళాశాల బాగోతం శీర్షికతో వార్త వెలువడింది. అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా బాయ్స్ కి, గర్ల్స్ కి వేరు వేరు హాస్టల్ నిర్వహిస్తున్నారు. బాలికల హాస్టల్లో దాదాపు 140 విద్యార్థులు, బాయ్స్ హాస్టల్ లో దాదాపు 90 మంది విద్యార్థులు ఉంటున్నారు. గర్ల్స్ హాస్టల్ రాగూర్ కళాశాల మొదటి అంతస్థులో నిర్వహిస్తుండగా, బాయ్స్ హాస్టల్ మాత్రం బాన్సువాడ పట్టణంలోని టీచర్స్ కాలనీ లో నిర్వహిస్తున్నారు. వీటికి ఎలాంటి అనుమతులు లేవు.. కానీ కాసులకు కక్కుర్తి పడుతూ విద్యార్థులను, తల్లిదండ్రులను మోసం చేస్తున్నారు. అనుమతుల గురించి పక్కన పెడితే కనీసం ఈ హాస్టళ్లలో వార్డెన్ కూడా లేకుండా, ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా నిర్వహిస్తుండటం గమనార్హం. ఇదే విషయమై హాస్టల్ విద్యార్థులను వారి బాగోగుల గురించి అడగగా విస్తుపోయే నిజాలు బయటకి వచ్చాయి. స్థానిక టీచర్స్ కాలనీలో బాయ్స్ హాస్టల్ నిర్వహిస్తున్నారని, ఇక్కడ ఎలాంటి వంట గది లేదు. గర్ల్స్ కి, బాయ్స్ కి కళాశాలలోనే ఉందని, కేవలం విద్యార్థులు పడుకోడానికే బాన్సువాడ లో హాస్టల్ ఉందని, రోజు కళాశాలకి వెళ్లాలంటే కళాశాల యాజమాన్యం ఆటోల్లో తీసుకెళ్తారని, ప్రతిరోజు ఉదయం 8 గంటలకి వెళ్లి రాత్రి 8 గంటలకు తిరిగి వస్తామని అన్నారు. అలాగే రాగూర్ కళాశాలలో అని అడ్మిషన్ తీసుకోని అదే హాస్టల్ లో


ప్రమాదాపుటంచుల్లో విద్యార్థుల ప్రయాణం.


ఆదివారం కూడా కళాశాలకి వెళ్ళడానికి ఆటో కోసం ఎదురుచూపులు


2
ఆటో రావటంతో కళాశాలకి వెళుతున్నా హాస్టల్ విద్యార్థులు...

# ఠాగూర్ కళాశాలపై చర్యలేవి.?

## కళాశాలలో అనుమతులు లేకుండా హాస్టల్ నిర్వహణ.

( మొదటి పేజీ తరువాయి )

విద్యార్థులను ఉంచుతూ ఇక్కడ అర్హులైన టీచింగ్ సిబ్బంది లేకపోవడంతో క్లాస్ ల కోసం బాన్సువాడలో ఇంకో కళాశాలకి తరలిస్తున్నారు. అలాగే ఠాగూర్ కళాశాలలో కనీసం ఫ్యాన్లు కూడా లేవని, బాయ్స్ హాస్టల్ అయితే మరి దారుణంగా ఉందని, పడుకో దానికి ఒక పెద్ద హాల్, మరో రెండు చిన్న రూములు మాత్రమే ఉన్నాయని, బాత్రూంలు అయితే మరి దారుణమైన పరిస్థితి ఉందని, అందులోనే బిక్కు బిక్కుమని ఉంటున్నామని అన్నారు. కనీసం ఆదివారం రోజు కూడా సెలవు ఇవ్వకుండా కళాశాలకి వెళ్లి చదువుకోవాలని, కనీసం ఆడుకోవడానికి సమయం ఇవ్వడం లేదని వాపోయారు. ఇదే విషయమై ఇంట ర్మీడియట్ జిల్లా అధికారికి ఆదివారం కూడా కళా శాలకు ఆటోలో తీసుకువెళ్తున్న దృశ్యాలు పంపగా ఎలాంటి జవాబు లేదు. ఇంత జరుగుతున్న, ఇన్ని సార్లు అధికారి దృష్టికి తీసుకువెళ్లిన మౌనం పాటి స్తున్నారు అంటే కళాశాలల యాజమాన్యాలు ఎంత ముట్టచెప్పున్నారో అర్థం అవుతుంది.

### కలెక్టర్ సార్.... మీరైనా స్పందించండి

కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలం తాడ్కోల్ శివారులోని ఠాగూర్ కళాశాలలో ఎలాంటి అనుమతులు లేకుండా కళాశాలలో, బాన్సువాడ టీచర్స్ కాలనీలో హాస్టల్ నిర్వహిస్తున్నారు. ఈ విషయం జిల్లా ఇంటర్మీడియట్ అధికారి దృష్టికి తీసుకెళ్లినా సరైన చర్యలు తీసుకోవడం లేదు. పైగా నిజాన్ని నిర్భయంగా చెప్తుంటే విలేకరిపై కేస్ పెడతామని బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఇప్పటికైనా కలెక్టర్ దృష్టి సారించి అనుమతులు లేకుండా నడుపుతున్న హాస్టళ్ళని సీజ్ చేసి, కళాశాల యాజమాన్యంపై, ఇంటర్మీడియట్ జిల్లా అధికారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# ప్రమాదవశాత్తూ చెట్టుకు ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు.

## ఆరుగురు ప్రయాణికులకు గాయాలు.





ఎల్లారెడ్డి, ఆగస్ట్ 26 సూర్య మేజర్ న్యూస్

ఆర్టీసీ బస్సు చెట్టుకు ఢీకొని ఆరుగురు ప్రయాణికులకు తీవ్ర గాయాలు అయిన సంఘటన ఎల్లారెడ్డిలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం., ఎల్లారెడ్డి మండలంలోని హాజీపూర్ గేటు మూల మలుపు వద్ద కామారెడ్డి నుండి ఎల్లారెడ్డి వస్తున్న ఆర్టీసీ బస్సు ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును తప్పించబోయి ప్రమాదవశాత్తు చెట్టుకు ఢీ కొట్టింది. దీంతో ఒక్కసారిగా బస్సులో ఉన్న ప్రయాణికులు భయాందోళనకు గురై అంబులెన్స్ కు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి మదన్ మోహన్ రావు ట్రస్ట్ అంబులెన్స్ ద్వారా గాయాలైన ప్రయాణికులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ప్రస్తుతం ఎల్లారెడ్డి ప్రభుత్వాసుపత్రిలో ఆరుగురు చికిత్స పొందు తున్నారు. స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉండగా సమా చారం మేరకు సంఘటన స్థలానికి వెళ్లి గాయాలైన వారితో మాట్లాడి ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు కు ఎమ్మెల్యే సూచిం చారు. సంఘటన స్థలానికి ఫైర్ ఉద్యోగులు పోలీసులు చేరుకొని ప్రమాద స్థలం ను పరిశీలించారు. అనం తరం ట్రాఫిక్ క్లియర్ చేశారు.

# రైతు బాంధవుడు మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్



బిక్కనూర్, ఆగస్టు 26, సూర్య మెజార్ న్యూస్

రైతు బాంధవుడు మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ అని మండలంలోని బస్వాపూర్ బిఆర్ఎస్ నాయకులు అన్నారు. సోమవారం గ్రామంలోని సింగిల్ విండో సొసైటీ కార్యాలయ ఆవరణలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ చిత్రపటానికి సొసైటీ మాజీ వైస్ చైర్మన్ మద్ది స్వామి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. రైతు కుటుంబంలో పుట్టిన గంప గోవర్ధన్ మండలం లోని కాచాపూర్ గ్రామ రైతుల బాధను చూసి గత సంవత్సరం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తో మాట్లాడి రైతుల సౌకర్యార్థం బస్వాపూర్ గ్రామం నుండి కాచాపూర్ గ్రామానికి నూతన సొసైటీ ఏర్పాటు చేస్తూ జీవోను తీసుకు వచ్చారని, కాచాపూర్ సొసైటీ పరిధిలోని రైతు లందరూ మాజీ ఎమ్మెల్యే గంప గోవ ర్ధన్ కు రుణపడి ఉంటారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమం లో సొసైటీ మాజీ డైరెక్టర్లు పాతూరి రాజిరెడ్డి, రామ్ రెడ్డి, నర్సింలు, గౌరీ గారి సుధాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుర్రి గోపాల్, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అమరావతి సిద్ది రామిరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మల్లారెడ్డి, గౌరీ గారి రాజిరెడ్డి, కర్నాల మల్లేశం పెద్ద ఎత్తున పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతీ విద్యామందిర్ లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

భీమ్‌గల్, ఆగస్ట్ 26, సూర్య మేజర్ న్యూస్





భీమ్‌గల్ మండల కేంద్రంలోని శ్రీసరస్వతి విద్యామందిర్ ఉన్నత పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల గౌరవ అధ్యక్షులు కే. గంగారాం, పాఠశాల కార్యదర్శి జి. నర్సయ్య మాట్లాడుతూ., హిందూ పంచాంగం ప్రకారం శ్రావణమాసంలో కృష్ణపక్షంలో వచ్చే అష్టమి తిథి నాడు కృష్ణాష్టమిని జరుపుకుంటారనీ భాగవతం ప్రకారం విష్ణుమూర్తి దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కొరకు తన దశావతారాలలో 8వ అవతారంగా శ్రీకృష్ణుడిగా జన్మించాడు. శ్రీకృష్ణుడు తన చిలిపి చేష్టలతో జీవిత పరమార్థాన్ని వివరించాడు. వెన్నదొంగగా మారి గోపికలతో పాటు అందరి మనసు దోచుకున్నాడు. గోప బాలకుడిగా, సోదరునిగా, అసుర సంహారిగా, ధర్మ సంరక్షకుడిగా ఇలా ఎన్నో పాత్రలను పోషించి జగద్గురువుగా పేరొందినాడు. పాఠశాలలో జరిగిన కృష్ణాష్టమి వేడుకలలో విద్యార్థులు ప్రదర్శించిన శ్రీకృష్ణ లీలలు, నృత్యాలతో పాటు గోపిక వేషధారణలో వచ్చిన విద్యార్థులు ఉట్టి లాగుతుంటే శ్రీకృష్ణ వేషధరనలో వచ్చిన విద్యార్థులు ఉట్టిని పగులగొట్టే సన్నివేశాలు అందరిని ఆకట్టుకున్నాయి. అలాగే శ్రీకృష్ణ, గోపిక వేషధారణలలో వచ్చిన విద్యార్థులందరికీ పాఠశాల కమిటీ సభ్యులచే మెమొంటోలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యేన్న శ్రీధర్, మంచె గణేష్, ప్రధానాచార్యులు రాస రవికుమార్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జి. నర్సారెడ్డి, పాఠశాలలో పని చేసే ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ ఆర్టీసీ బస్టాండ్ లో ఎమ్మెల్యే హల్చల్.

## పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచన.

ఆర్మూర్ ప్రతినిధి, ఆగస్టు 26 సూర్య మేజర్ న్యూస్.



ఆర్మూర్ ఆర్టిసి బస్టాండ్ లో సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేసి హల్చల్ సృష్టించారు. బస్టాండ్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. చెత్తా చెదారాన్ని ఉ ండకుండా ఎప్పటికప్పుడు పరిసరాలు శుభ్రంగా ఉండేవిధంగా చూడాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. బస్టాండ్ ప్రాంగణంలో గల పలు హెూటల్స్, ఇతర దుకాణ సముదాయాలను పరిశీలించారు. శుభ్రత పాటిస్తూ నాణ్యమైన ఆహారం అందించాలని యజమానులకు సూచించారు. ప్రయాణికులు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత ఆర్టీసీ అధికారులపై ఉ ంటుందన్నారు. అనంతరం ఆర్టీసీ రీజనల్ మేనేజర్ తో ఫోన్ లో మాట్లాడారు. ఆర్టిసి హద్దులు గుర్తించి చుట్టూ ప్రహరి గోడ నిర్మించాలని, అదేవిధంగా మరుగుదొడ్లు, బాత్రూమ్స్ శుభ్రంగా ఉండేలా చూడాలని కోరారు. ఆర్మూర్ ప్రాంతంలో చైన్స్ స్నాచింగ్లు అధికంగా జరుగుతున్నందున పోలీసులు నిరంతరం నిఘా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట ఆర్టీసీ డిఎం, సూపరిండెంట్, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలు అప్రమత్తంగా ఉండండి.

రాజంపేట, ఆగస్టు 26, సూర్య మేజర్ న్యూస్

సైబర్ క్రైమ్ నేరస్తులు వారి యొక్క నేర విధానాన్ని మార్చుకొని పోలీసులము పోలీస్ స్టేషన్ నుంచి ఫోన్ చేస్తున్నాను. మీ కొడుకు లేదా మీ తమ్ముడు వలన కేసులో అరెస్టు అయ్యి, ఇప్పుడు మా దగ్గరనే ఉన్నాడు. మీరు వెంటనే డబ్బు తీసుకొని రావాలి. విడిపించుకుని పోవాలని చెప్పి చేస్తున్నారు. అలా జిల్లా వ్యాప్తంగా ఒకరిద్దరికీ ఫోన్లు కూడా రావడం జరిగిందని రాజంపేట ఎస్ఐ పుష్పరాజ్ తెలిపారు. అలాంటి మోసపూరిత కాల్స్ నీ ఎట్టి పరిస్థితిలో నమ్మకూడదని, ఒకవేళ మీకు అలాంటి కాల్స్ ఏమైనా వచ్చిన ఎడల వెంటనే మీకు దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్లో గాని లేదా మీ సంబంధిత పోలీస్ స్టేషన్లో గాని తెలియచేయాలని, ఒకవేళ వారు డబ్బులు డిమాండ్ చేసినట్లయితే ఎట్టి పరిస్థితుల్లో కూడా డబ్బులు ఇవ్వకూడదని తెలపడం జరిగింది. అంతేగాక పోలీసు వారి యొక్క మరియు ప్రముఖుల యొక్క ఫోటోలను వారి వాట్సాప్ ప్రొఫైల్, డీపీలుగా పెట్టుకొని మోసాలకు పాల్పడుతున్నారని, కాబట్టి అట్టివారి విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. మీకు ఎలాంటి సైబర్ క్రైమ్, సంబంధించిన విషయం తెలిసిన లేదా మీరు సైబర్ క్రైమ్ కు గురి అయిన వెంటనే డయల్ 100కి ఫోన్ చేయండి పోలీసులు అందుబాటులో రాజంపేట ఎస్ఐ పుష్ప రాజ్ ఆదివారం ఒక ప్రకటన ద్వారా ఉంటారని తెలిపారు.



# వ్యవసాయ విద్యార్థులు పొలం బాట

సదాశివనగర్, ఆగస్టు 26, సూర్య మేజర్ న్యూస్



హైదరాబాదులోని రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో అగ్రికల్చరల్ బీఎస్సీ చదువుతున్న విద్యార్థులు పొలం బాట పట్టారు. సోమవారం సదాశివనగర్ మండలంలోని పద్మాజివాడి గ్రామానికి చెందిన ముసుకు సంతోష్ రెడ్డి చెందిన పత్తి చేనులో విద్యార్థులు %=ూఔజ్రూ% ప్రోగ్రాం లో భాగంగా వ్యవసాయ పనులు చేశారు. పత్తిలో చేపట్టవలసిన యాజ మాన్య పద్ధతులను రైతులకు వివరించి రసాయనిక ఎరువులు వాడే విధానాన్ని వారు సూచించారు. తక్కువ పెట్టుబడి తో ఎక్కువ లాభాలు ఎలా రావాలో వ్యవసాయ విధానాలను వారు వివరించి పత్తి చేనులో రసాయనిక ఎరువులు వేసి చూపించారు. పి జె టీఎస్ ఏయు విద్యార్థినిలు ఈషా, వసంత, ప్రగతి, మంజుల, హారిక లు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

రాజంపేట, ఆగస్టు 26, సూర్య మేజర్ న్యూస్



రాజంపేటలో సోమవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు శ్రీ కృష్ణుడు, గోపికల వేషధారణలో ఆకట్టుకున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల్ని చూసి సంబరపడ్డారు. రాజంపేట సాయిబాబా మందిరం వద్ద ఉట్లను ఏర్పాటుచేసి సంబరంగా గడిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# సొసైటీని విచ్ఛిన్నం చేసిన వ్యక్తికి సన్మానం చేయడం సిగ్గుచేటు

♦ టిఆర్ఎస్ హయంలోనే కాచాపూర్ సొసైటీ ఏర్పాటు



బిక్కనూర్, ఆగస్టు 26, సూర్య మేజర్ న్యూస్

మండలంలోని కాచాపూర్ సొసైటీని విచ్ఛిన్నం చేసిన మాజీ మంత్రి షబ్బీర్ అలీకి సన్మానాలు చేయడం సిగ్గుచేటని, బస్వాపూర్ సింగిల్ విండో సొసైటీ మాజీ వైస్ చైర్మన్ మద్ది స్వామి ఆరోపించారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ., 2005 సంవత్సరంలో నష్టాల్లో ఉన్న కాచాపూర్ సొసైటీని బస్వాపూర్ సొసైటీలో అప్పటి మంత్రిగా పనిచేసిన షబ్బీర్ అలీ విలీనం చేశాడని, అప్పటినుండి కాచాపూర్ రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఈ విషయాన్ని తెలుసుకొని మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ 2023లో బస్వాపూర్ నుండి కాచాపూర్ ను వేరు చేస్తూ నూతన సొసైటీ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయని, ఎన్నికల కోడ్ కారణంగా నూతన సొసైటీని ప్రారంభించలేదని, కాచాపూర్ సొసైటీని ఏర్పాటు చేసిన ఘనత మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ కు దక్కుతుందని, అప్పట్లో కాచాపూర్ సొసైటీ ఏర్పాటు జీవో రావడంతో అప్పట్లో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే గంప గోవర్ధన్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన నాయకులే మళ్లీ ఇప్పుడు గతంలో సొసైటీని విచ్ఛిన్నం చేసిన షబ్బీర్ అలీ చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం, ఆయనను సన్మానించడం సిగ్గుచేటన్నారు. సొసైటీ చైర్మన్ గా ఉన్న లింగాల కిష్టా గౌడ్ కు చిత్తశుద్ధి ఉంటే మాజీ ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలుపాలని, అలాకాకుండా తన స్వార్థం కోసం షబ్బీర్ అలీకి సన్మానం చేయడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. ఉమ్మడి డిసిసిబి డైరెక్టర్గా కొనసాగుతున్న కిష్టా గౌడ్ బస్వాపూర్ సొసైటీలో చేసిన అక్రమాలను బయట పెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ డైరెక్టర్లు పాతూరి రాజిరెడ్డి, రామ్ రెడ్డి, నర్సింలు, గౌరీ గారి సుధాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుర్రి గోపాల్,బిఅర్ఎస్ గ్రామ అధ్యక్షుడు అమరావతి సిద్ధిరామిరెడ్డి, నాయకులు మల్లారెడ్డి, బాలా గౌడ్, గౌరీ గారి రాజిరెడ్డి, కార్నల మల్లేశం పెద్ద ఎత్తున పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఇల్లు లేని వారికి గృహలక్ష్మి పథకం..

## ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి





ఆర్మూర్ ప్రతినిధి
ఆగస్టు 25 సూర్య మేజర్ న్యూస్.

ఇల్లు లేని నిరుపేదలకు అతి త్వరలో గృహలక్ష్మి పథకం ద్వారా రుణ సహాయం అందిస్తామని ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు. ఆర్మూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వం లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను అప్పటి నాయకులు విస్మరించారని ఆరోపించారు. సీఎం సహాయ నిధి ఎల్ ఓ సి చెక్కుల విషయమై ప్రభుత్వంపై ఒత్తిడి చేయడంతో మంజూరు చేసినట్లు వివరించారు. నియోజకవర్గ పరిధిలోని ఆలూరు మండల కేంద్రంలో ఆదివారం సీఎం సహాయ నిధి చెక్కులను బాధిత కుటుంబాల వారికి అందజేశారు. గత ప్రభుత్వంలో దరఖాస్తు చేసుకున్న వాటికి రుణం మంజూరు కావడంతో మండలంలోని దేగాం, పిప్రి, ఆలూర్ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు అందజేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన వారికే చెందాలని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు నిజమైన లబ్ధిదారులకు అందినప్పుడే అభివృద్ధి అవుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఆర్మూర్ అధ్యక్షుడు రోహిత్ రెడ్డి, ఆలూర్ మండల పార్టీ అధ్యక్షుడు గిరీష్, యాదగిరి, ముత్తన్న తదితరులు పాల్గొన్నారు.

# మందర్న నుండి బోధన్ శివాలయం వరకు భక్తుల పాదయాత్ర

బోధన్, ఆగష్టు 26, సూర్య మేజర్ న్యూస్

నిజామాబాద్ జిల్లా సాలూర మండలం మందర్న గ్రామానికి చెందిన శివ భక్తులు శ్రావణ సోమవారం సందర్భంగా మందర్న గ్రామం నుండి బోధన్ ఏక చక్రేశ్వర శివాలయం వరకు పాదయాత్రగా బయలుదేరారు. శివ భక్తులకు మార్గమధ్యంలో సాలురా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందర్న రవి, మాజీ సర్పంచ్ గంగాధర్ భక్తులకు పండ్లు మరియు నీటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., ప్రతి ఏటా తమ గ్రామం నుండి శివ భక్తులు పాదయాత్ర గా బోధన్ శివాలయం వరకు నడిచి వెళ్తారని, శ్రావణ మాసంలో శివుడిని పూజిస్తే కోరిన కోరికలు తీరుస్తాడని వారి నమ్మకం.



# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే





**ఎల్లారెడ్డి, ఆగస్ట్ 26, సూర్య మేజర్ న్యూస్**

ఎల్లారెడ్డి మండల కేంద్రంలో నిర్మిస్తున్న 300 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సోమవారం ఎమ్మెల్యే మదన్ మోహన్ పరిశీలించారు. సంబంధిత కాంట్రాక్టర్లతో మాట్లాడి జరుగుతున్న పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. త్వరలో కరెంట్, డ్రైనేజీ మరియు ఇతర మౌళికసాదుపాయల పనులను వెంటనే పూర్తీ చేయాలని ఆదేశించారు. ఇండ్లను పూర్తిచేయడానికి మరో 40 లక్షల నిధులు కావాలని అధికారులు కోరగా స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ (ఎస్ డి ఎ ఫ్ ) సాయంత్రం వరకు జిల్లా కలెక్టర్ తో మాట్లాడి నిధులు మంజూరు చేయిస్తానని అన్నారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ., డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో ఎటువంటి అవకతవకలు జరగకుండా నిజమైన లబ్దిదారులకు 300 కుటుంబాలకు డబుల్ బెడ్రూమ్ ఇండ్లను మరో 15-20 రోజులలో అందజేస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ, డిఈ, మున్సిపల్ అధికారులు, సంబధిత కాంట్రాక్టర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వం..

- అర్హులైన ప్రతి ఒక్కరికి రుణ మాఫీ
- వ్యవసాయ అధికారులు మీ ఇంటి వద్దకే వస్తారు రైతుల వివరాలు సేకరిస్తారు
- ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు.





**ఎల్లారెడ్డి, ఆగస్ట్ 26, సూర్య మేజర్ న్యూస్**

రుణమాఫీ కానీ రైతులు ఎటువంటి అనుమానాలు పెట్టుకోవద్దు %ఖఅఱ%, అర్హులైన ప్రతి ఒక్కరికి రుణమాఫీ అందజేసెలా ప్రభుత్వం కసరత్తు నిర్వహిస్తుంది అని సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ., నేటి వరకు ఎల్లారెడ్డి నియోజకవర్గం లో 29,739 మందికి 205 కోట్ల రుణమాఫీ వచ్చింది. రుణమాఫీ కానీ రైతుల కోసం ప్రభుత్వం రైతు భరోసా పంట రుణమాఫీ అనే యాప్ ని రూపొందించింది. ఈ యాప్ మంగళవారం నుండి నమోదు ప్రక్రియ ప్రారంభం కానుంది. మీ మీ గ్రామాల ఏఈవోలు, ఏవోలు మీ ఇళ్ల వద్దకే వచ్చి రైతుల వివరాలు నమోదు చేసుకుంటారు అని అన్నారు. కుటుంబ సభ్యుల ఫోటోలు వీటితోపాటు కుటుంబ సభ్యులు ధ్రువీకరణ పత్రాన్ని పంచాయతీ కార్యదర్శి సంతకంతో వ్యవసాయ అధికారులకు అందజేయాల్సి ఉంటుంది. రెండు లక్షల పైన ఉన్న రుణాల మొత్తాన్ని రైతులు బ్యాంకుకు చెల్లించాలి. అనంతరం అధికారులు పరిశీలించి వారికి మాఫిని అందజేస్తారు. రైతులు రుణమాఫీ పట్ల ఎటువంటి అనుమానాలు పెట్టుకోకండి. అర్హులైన ప్రతి ఒక్కరికి రుణమాఫీ అందజేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వం ప్రతిపక్షం బురద జల్లడానికి మాత్రమే రుణమాఫీ కాలేదు అని బూటకపు మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కురుమ సాయి బాబా, నాగం గోపి కృష్ణ, వినోద్ గౌడ్, గాదే తిరుపతి,పప్పు వెంకటేశం, యన్ యస్ యు ఐ నాయకుడు నాగం శ్రీనివాస్, లిగంపెట్ నాయకులు నార గౌడ్, పతియొద్దిన్, నాగిరెడ్డి పెట్, నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

**మాక్లూర్, సూర్య మేజర్ న్యూస్, ఆగస్టు 26**

మాక్లూర్ పోలీస్ స్టేషన్ కు బదిలీపై వచ్చిన రాజశేఖర్ ను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రవి ప్రకాష్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భరత్,జైల్ సింగ్, విఠల్, దేవన్న, పీర్ సింగ్, చిన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ సలహాదారుడిని సన్మానించిన కాచాపూర్ నాయకులు

**బిక్కనూర్, ఆగష్టు 26, సూర్య మేజర్ న్యూస్**



రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీని సోమవారం మండలంలోని కాచాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. కాచాపూర్ ను బస్వాపూర్ సింగిల్ విండో సొసైటీ నుండి వేరు చేసి రైతుల సౌకర్యార్థం ప్రత్యేక సొసైటీని ఏర్పాటు చేసినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. షబ్బీర్ అలీ ని సన్మానించిన వారిలో డిసిసిబి ఉమ్మడి జిల్లాల డైరెక్టర్ లింగాల కృష్ణ గౌడ్, మాజీ ఎంపీపీలు గాల్ రెడ్డి, బైండ్ల సుదర్శన్, జిల్లా ప్రణాళికం సంఘ ఉపాధ్యక్షుడు దశరథం గ్రామ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మద్ది చంద్రకాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, ఎన్ఆర్ఐ సెల్ జిల్లా అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుదర్శన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అందే దయాకర్ రెడ్డి, తాటిపాముల లింబాద్రి పార్టీ నాయకులు ఉన్నారు.

# ఆర్టీసీ బస్సు ప్రమాదం పై కేసు నమోదు చేసిన పోలీసులు

**ఎల్లారెడ్డి, ఆగస్ట్ 26, సూర్య మేజర్ న్యూస్**



ఎల్లారెడ్డి మండలంలోని హాజీపూర్ తండా వద్ద ప్రయాణికులతో వెళుతున్న ఆర్టీసీ బస్సు కామారెడ్డి నుంచి ఎల్లారెడ్డి వైపు వెళ్తుండగా హాజీపూర్ తండా దాటిన తర్వాత కల్వర్టు వద్ద గల మర్రి చెట్టుకు ఆర్టీసీ బస్సు డ్రైవర్ బస్సును అతి వేగంగా నడపటంతో అదుపుతప్పి చెట్టుకు ఢీ కొట్టినది. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న కొంతమంది ప్రయాణికులకు ( కండక్టర్ తో సహా) గాయాలు అయినవి. ఇట్టి విషయమై గాయపడిన ప్రయాణికురాలి కొడుకు శివకుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపినారు.



# గుర్రాల సరోజనమ్మకు ఘనంగా సన్మానం.

బోధన్, ఆగష్టు 26, సూర్య మేజర్ న్యూస్



నిజామాబాద్ జిల్లా సాలూర మండల కేంద్రంలోని అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం (లైబ్రరీ)లో సోమవారం ప్రముఖ సామాజిక సేవకురాలు, రాష్ట్ర ప్రభుత్వ అవార్డు గ్రహీత గుర్రాల సరోజనమ్మ కు లైబ్రరీ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. లైబ్రరీకి పాఠకుల సౌకర్యం ఆమె తన సొంత నిధులు 48 వేల రూపాయలు వెచ్చించి టాయిలెట్ నిర్మాణం చేయించారు. దాంతో గుర్రాల సరోజనమును కృతజ్ఞత భావంతో సాలుర గ్రామస్తులు, లైబ్రరీ కమిటీ ఆధ్వర్యంలో శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘం నాయకులు ఇల్తెపు శంకర్ మాట్లాడుతూ., ఉపాధ్యాయ వృత్తిలో విద్యార్థులకు బోధించి, రిటైర్డ్ అయినా కూడా సమాజ సేవలో మమేకం కావాలనే లక్ష్యంతో గుర్రాల సరోజినమ్మ మంచి పనులకు ఆర్థిక సాయం చేస్తూ సేవ చేయడం ఎంతో గొప్ప పరిణామమని అన్నారు. సాలూర లైబ్రరీ ఏర్పాటు ఎంతో ఉన్నత లక్ష్యంతో జరిగిందని దానిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. అనంతరం భువనేశ్వర్ జీ.ఎస్.టీ ఇంటలిజెన్స్ డిప్యూటీ కమిషనర్ ఇల్తెపు శేషు మాట్లాడుతూ., గుర్రాల సరోజనమ్మ ఆమె చేస్తున్న సేవలు అమోఘమని ఆమె నేటి తరానికి అందరికీ ఆదర్శప్రాయురాలని కొనియాడారు. లైబ్రరీ అనేది విజ్ఞాన భాండగారమని దానిని ఎంత ఉపయోగించుకుంటే జీవితంలో అంత ఉన్నత స్థాయికి ఎదుగుతామని అన్నారు.

# సకాలంలో ఓ పాజిటివ్ రక్తాన్ని అందజేసిన ఐవీఎఫ్ సభ్యులు ఓరుగంటి మల్లేష్ గుప్తా.

- రక్తదాతను అభినందించిన ఉప్పల శ్రీనివాస్ గుప్తా.
- ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు.

కామారెడ్డి, సూర్య మెజర్ న్యూస్, ఆగష్టు 26

హైదరాబాదులోని ఓ ప్రైవేటు వైద్యశాలలో అత్యవసరంగా కమలాదేవి (65) కి ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలును సంప్రదించడంతో కాటేదాన్ కు చెందిన ఐవీఎఫ్ సభ్యులు ఓరుగంటి మల్లేష్ గుప్తా మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి 24వ సారి రక్తదానం చేసి ప్రాణ దాతగా నిలిచారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ, ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తూ సమాజంలో రక్తదానం యొక్క ఆవశ్యకతను చాటిచెబుతున్న ఓరుగంటి మల్లేష్ గుప్తాను ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా ప్రత్యేకంగా అభినందించారు.ఐవీఎఫ్ సభ్యులు రక్తదానానికి ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.రక్తదానం చేయాలనుకున్న



వారు వారి యొక్క వివరాలను 9492874006 నెంబర్ కు తెలియజేయాలన్నారు.

**రుద్రూర్ లో డేట్ అయిపోయిన చిప్స్ ప్యాకెట్ లభ్యం. ఫుడ్ సేఫ్టీ అధికారులు తొందర్లోనే చర్యలు తీసుకోవాలని డిమాండ్. ఫుడ్ ఐటమ్స్ తీసుకునే ముందు డేట్ చూసి తీసుకోవాలని పలువురు అంటున్నారు.**



# జంగంపల్లి కృష్ణ మందిరంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు





బిక్కనూర్, ఆగస్టు 26, సూర్య మేజర్ న్యూస్

మండలంలోని జంగంపల్లి గ్రామ శివారులో 44వ జాతీయ రహదారి పక్కన ఉన్న మురళీకృష్ణ మందిరంలో సోమవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మండలం నుండే కాకుండా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం సుప్రభాతం, గణపతి పూజ, ధ్వజరోహణం గౌరీ పూజ నిర్వహించిన అనంతరం గ్రామంలోని రాజేశ్వర స్వామి ఆలయం నుండి యాదవ సంఘం ఆధ్వర్యంలో ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువచ్చి ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి 56 రకాల స్వీట్ లను స్వామివారికి నివేదిక సమర్పించారు. భక్తుల కోసం పెద్ద ఎత్తున అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం స్వామివారి డోలారోహణ, ఉట్టి కొట్టుట కార్యక్రమం కన్నుల పండుగగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రంగు హన్మగౌడ్, గంగుల జనార్ధన్ రెడ్డి, గువ్వ బుచ్చయ్య, శివకుమార్ వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్చకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఎల్లారెడ్డిలో ఘనంగా గోకులాష్టమి.

- వేద బ్రాహ్మణోత్యములచే యజ్ఞం నిర్వహణ.
- శ్రీకృష్ణుని వేషధారణలో అలరించిన పలువురు చిన్నారులు.





ఎల్లారెడ్డి, ఆగస్ట్ 26, సూర్య మేజర్ న్యూస్

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు సోమవారం కన్నుల పండగగా సాగాయి. పట్టణ కేంద్రం లోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో నిర్వహించిన శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలలో పట్టణ ప్రజలతో పాటు పరిసర గ్రామ ప్రజలు పాల్గొన్నారు. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీకృష్ణాష్టమి వేడుకలలో భాగంగా చిన్నారులు శ్రీకృష్ణుని వేషధారణలో అలరించారు, కాగా ఉదయం వేణుగోపాల స్వామి ఆలయంలో వేద బ్రాహ్మణోత్ములచే లోక కళ్యాణార్థం యజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గోమాతకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులతో ఉట్టి వేడుకలు నిర్వహించగా, చిన్నారులంతా చిన్ని కృష్ణుని వేషాధారణలతో హుషారుగా పాల్గొని ఉట్టిన కొడుతూ కేరింతలు కొట్టారు. అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమాన్ని విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పూజారి ప్రణయ్, ఆలయ ధర్మకర్త సిద్ధి శ్రీధర్ గుప్త, విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు తులసీదాస్,, వినోద్, నవీన్ చారి, భరత్, విజయ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రావణమాస మహోత్సవంలో ప్రత్యేక పూజలు చేసిన జుక్కల్ ఎమ్మెల్యే

బాన్సువాడ, ఆగష్టు 26, సూర్య మేజర్ న్యూస్

బాన్సువాడ మండలం బోర్లం గ్రామంలోని ఆది బసవేశ్వర దేవస్థానం నందు సోమవారం శ్రావణ మాస మహోత్సవంలో ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. సద్గురు సోమయప్పని కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

